ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.05.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈరోజు భారత్-అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో సాధిస్తున్న నిరంతర పురోగతితో పాటు ప్రాంతీయ, ప్రపంచ శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

2. దేశ పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వారి జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వ ఉద్యోగాలు ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు.

3. 'విబి-గ్రామ్ జి' చట్టం, 2025 కింద ప్రభుత్వం ముసాయిదా నిబంధనలపై ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియచేయాలని ప్రభుత్వం కోరింది.

4. నైరుతి రుతుపవనాలు ఈరోజు నైరుతి, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరిన్ని ప్రాంతాలకు, నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతంలో మరిన్ని ప్రాంతాలకు విస్తరించాయి.

5. ఐపిఎల్ క్రికెట్ లో ఇంకొద్ది సేపట్లో ప్రారంభమయ్యే మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్‌తో లక్నో సూపర్ జాయింట్స్ తలపడనుంది.

**REV EVE US SEC RUBIO DELHI:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఈరోజు భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ స్ట్రాటజిక్ భాగస్వామ్యంలో సాధిస్తున్న నిరంతర పురోగతితో పాటు ప్రాంతీయ, ప్రపంచ శాంతి భద్రతలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. సెక్రటరీ రూబియో ఈరోజు మధ్యాహ్నం న్యూఢిల్లీలోని సేవా తీర్థ్‌లో ప్రధానమంత్రి మోదీని కలిశారు. ప్రపంచ సంక్షేమం కోసం భారత్, అమెరికాలు కలిసికట్టుగా పనిచేయడం కొనసాగిస్తాయని ప్రధానమంత్రి మోదీ సోషల్

మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు (NSA) అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. రక్షణ, వ్యూహాత్మక సాంకేతికతలు, వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన భద్రత, కనెక్టివిటీ, విద్య, ప్రజల మధ్య సంబంధాలతో సహా విస్తృత శ్రేణి రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో సాధిస్తున్న నిరంతర పురోగతిని సెక్రటరీ రూబియో ప్రధానమంత్రి మోదీకి వివరించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పశ్చిమ ఆసియాలోని పరిస్థితులతో సహా వివిధ ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై అమెరికా దృక్పథాన్ని సెక్రటరీ రూబియో పంచుకున్నారు. శాంతి ప్రయత్నాలకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని మోదీ పునరుద్ఘాటించారు. చర్చలు, దౌత్యం ద్వారా వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే పిలుపును ఆయన మరోసారి గుర్తుచేశారు. ఈ నెల 26న జరగనున్న క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు సెక్రటరీ రూబియో నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారతదేశానికి వచ్చారు. ఆయన ఈ ఉదయం అమెరికా నుండి కోల్‌కతా చేరుకున్నారు, అక్కడ ఆయన మిషనరీస్ ఆఫ్ చారిటీని సందర్శించి మదర్ థెరిసా వారసత్వానికి నివాళులర్పించారు. విదేశాంగ మంత్రి సెక్రటరీ రూబియో రేపు ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ పర్యటన భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ స్ట్రాటజిక్ భాగస్వామ్యానికి మరింత బలాన్ని చేకూరుస్తుందని భావిస్తున్నారు.

NSD

**DAY. PM-ROZGAR MELA:**

దేశ పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వారి జీవితాలను సులభతరం చేయడానికి ప్రభుత్వ ఉద్యోగాలు ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగపడతాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన 19వ రోజ్‌గార్ మేలాను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం తన 'కర్మయోగుల'పై ఎంతో నమ్మకం ఉంచిందని, ఇప్పుడు వారు తమ అంకితభావం, ప్రవర్తన రోజువారీ చర్యల ద్వారా ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత వారిపైనే ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

**బైట్-నరేంద్రమోదీ**

ఈరోజు జరిగిన 19వ రోజ్‌గార్ మేలాలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు సంస్థలలో కొత్తగా ఎంపికైన యువతకు 51 వేలకు పైగా నియామక పత్రాలను అందజేశారు. దేశ వ్యాప్తంగా 47 ప్రాంతాలలో ఈ రోజ్‌గార్ మేలా నిర్వహించబడింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ఎంపికైన ఈ కొత్త అభ్యర్థులు రైల్వే మంత్రిత్వ శాఖ, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఉన్నత విద్యా శాఖతో పాటు పలు ఇతర మంత్రిత్వ శాఖలు, విభాగాలలో చేరనున్నారు.మన దేశ వృద్ధి పయనంలో భాగస్వాములు కావడానికి ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోందని మోదీ హైలైట్ చేశారు. దేశంలోని యువతకు మరిన్ని అవకాశాలు, ఉపాధి, అంతర్జాతీయ అనుభవాన్ని అందించే లక్ష్యంతో ప్రపంచంలోని వివిధ దేశాలతో భారతదేశం భాగస్వామ్యం కుదుర్చుకుంటోందని ప్రధానమంత్రి చెప్పారు.

NSD

**NCW DELHI:**

ఢిల్లీలోని జామియా నగర్‌లో ఒక దళిత మహిళపై జరిగినట్లుగా ఆరోపణలు వస్తున్న కిడ్నాప్, సామూహిక అత్యాచారం, బలవంతపు మతమార్పిడి గురించిన మీడియా నివేదికలపై జాతీయ మహిళా కమిషన్ సుమోటోగా స్పందించింది. ఈ విషయమై ఎన్‌సిడబ్ల్యు చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు లేఖ రాశారు, ఈ ఘటనపై తక్షణ, కఠినమైన, నిర్దిష్ట కాలపరిమితితో కూడిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే దీనిపై తీసుకున్న వివరణాత్మక చర్యల నివేదికను ఏడు రోజుల్లోగా సమర్పించాలని కోరారు. ఈ కేసులో నమోదైన ఎఫ్ఐఆర్, భారతీయ న్యాయ సంహిత ఎస్సీ/ఎస్టీ చట్టం కింద చేర్చిన సెక్షన్లు, నిందితులందరి అరెస్టు, నిర్వహించిన వైద్య, ఫోరెన్సిక్ పరీక్షలు, మేజిస్ట్రేట్ ముందు బాధితురాలి స్టేట్‌మెంట్ రికార్డింగ్, ఆమెకు భద్రత, గోప్యత, రక్షణ, కౌన్సిలింగ్, పునరావాసం కల్పించడానికి తీసుకున్న చర్యల వివరాలను ఆ నివేదికలో తెలియజేయాలని కోరారు. సామూహిక అత్యాచారం, కుల ఆధారిత హింస బలవంతపు మతమార్పిడి వంటి ఆరోపణలు అత్యంత తీవ్రమైన స్వభావాన్ని కలిగి ఉన్నాయని, వీటిని అత్యంత సున్నితత్వంతో, నిష్పక్షపాతంగా తక్షణ అత్యవసరంగా విచారించాలని కమిషన్ పేర్కొంది.

NSD

**G-RAM-G DRAFT RULES:**

విస్తృత ప్రజా సంప్రదింపుల కోసం 'విబి-గ్రామ్ జి' చట్టం, 2025 కింద ప్రభుత్వం ముసాయిదా నిబంధనలను ప్రచురించింది. దీనిపై ఏ వ్యక్తి అయినా, భాగస్వామ్య పక్షాలు, సంస్థలు లేదా విద్యాసంస్థలు తమ అభ్యంతరాలను లేదా సూచనలను వచ్చే నెల 21వ తేదీ లోపు పరిశీలన కోసం సమర్పించవచ్చని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ 'వికసిత్ భారత్-గ్రామ్ జి' చట్టం.. 20 సంవత్సరాల నాటి పాత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 స్థానంలో వస్తోంది. కొత్త చట్టం ప్రకారం, ఒక ఆర్థిక సంవత్సరంలో చట్టబద్ధమైన ఉపాధి హామీని 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం దీని ముఖ్య లక్ష్యం. మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం, ఈ ముసాయిదా నిబంధనలు చట్టంలోని సెక్షన్ 33 ఇతర సంబంధిత నిబంధనలకు అనుగుణంగా రూపొందించబడ్డాయి. ఈ సంవత్సరం జూలై 1వ తేదీ నుండి అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో అమలు చేయడానికి వీలుగా, ఈ నెల 11వ తేదీన విబి-గ్రామ్ జి చట్టం, 2025 నోటిఫై చేయబడింది.

NSD

**GOYAL - CANADA VISIT:**

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భారత వ్యాపార ప్రముఖుల ప్రతినిధి బృందంతో కలిసి మే 25 నుండి మూడు రోజుల పాటు కెనడాలో పర్యటించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు సెపా చర్చలను ముందుకు తీసుకెళ్లడానికి మంత్రి గోయల్ ఒట్టావా, టొరంటోలలో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ పర్యటన యొక్క ప్రధాన ఉద్దేశం భారత్-కెనడా సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడమే.

NSD

**KERALAM RAIN:**

భారత వాతావరణ శాఖ (IMD) మే 27వ తేదీ వరకు కేరళలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది, ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ ఎల్లో అలర్ట్ రేపు ఆరు జిల్లాల్లో, సోమవారం తొమ్మిది జిల్లాల్లో కొనసాగనుంది. నైరుతి రుతుపవనాలు ఈరోజు నైరుతి అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలకు, ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరిన్ని ప్రాంతాలకు, కొమొరిన్ ప్రాంతం, నైరుతి, ఆగ్నేయ, తూర్పు-మధ్య బంగాళాఖాతంతో పాటు అండమాన్ సముద్రంలోని చాలా ప్రాంతాలకు మరింత ముందుకు

విస్తరించాయి. ఈనెల 27వ తేదీ వరకు కేరళ-కర్ణాటక-లక్షద్వీప్ తీరాల వెంబడి మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

NSD

**DAY IPL-RESULTS:**

ఐపీఎల్ క్రికెట్‌లో ఈ సాయంత్రం లక్నోలోని భారత్ రత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి ఏకనా క్రికెట్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో లక్నో సూపర్ జాయింట్స్ తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7:30 గంటలకు ప్రారంభం కానుంది. అంతకుముందు, హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై సన్‌రైజర్స్ హైదరాబాద్ 55 పరుగుల తేడాతో విజయం సాధించింది. నిన్న రాత్రి మ్యాచ్‌లో విజయం సాధించినప్పటికీ, పాయింట్ల పట్టికలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మూడో స్థానంలోనే కొనసాగుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ బలమైన రికార్డు మెరుగైన పాయింట్ల కారణంగా అగ్రస్థానంలోనే కొనసాగుతోంది.

NSD

**REV EVE US SEC RUBIO DELHI:**

Prime Minister Narendra Modi and US Secretary of State Marco Rubio today discussed sustained progress in the India-US Comprehensive Global Strategic Partnership and issues related to regional and global peace and security. Secretary Rubio called on Prime Minister Modi at Seva Teerth in New Delhi this afternoon. Prime Minister Modi said in a social media post that India and the US will continue to work closely for the global good. External Affairs Minister Dr Jaishankar and NSA Ajit Doval were also present during the meeting. **Prime Minister's Office said in a statement that Secretary Rubio briefed Prime Minister Modi on the sustained progress in bilateral cooperation across a wide range of sectors, including defence, strategic technologies, trade and investment, energy security, connectivity, education and people-to-people ties. Secretary Rubio shared US perspective on various regional and global issues, including the situation in West Asia. Mr Modi reaffirmed India’s consistent support for peace efforts and reiterated the call for peaceful resolution of the conflicts through dialogue and diplomacy.** Secretary Rubio is on a four day visit to India to take part in the Quad Foreign Ministers’ meeting on the 26th of this month. He had arrived in Kolkata from the US this morning where he visited the Missionaries of Charity and paid homage to Mother Teresa's legacy. The External Affairs Minister and Secretary Rubio are scheduled to hold bilateral talks tomorrow. The visit is expected to add further strength to India-US Comprehensive Global Strategic Partnership.

**DAY. PM-ROZGAR MELA:**

**Prime Minister Narendra Modi emphasized that government jobs serve as a vital means to improve and ease the lives of the citizens. He made these remarks while addressing the 19th Rozgar Mela through video conferencing today. The Prime Minister noted that the nation has placed its trust in its Karmayogis, and it is now their responsibility to honour and strengthen that trust through their dedication, conduct, and everyday actions. BYTE-NARENDRA MODI** Mr Modi highlighted the world is eager to be a part of India's growth journey. The Prime Minister said that the country is also partnering with the various countries of the world, aimed at providing opportunities, employment, and global exposure to the youth of the nation. He noted that India is becoming the trusted supply chain partner of the globe. **BYTE-NARENDRA MODI** In the 19th edition of Rozgar Mela today, more than 51 thousand appointment letters to newly appointed youth in various Government departments and organisations were distributed. The Rozgar Mela was held at 47 locations across the country. The newly recruited candidates, selected from across the country, will be joining various Ministries and Departments including the Ministry of Railways, Home Affairs, Health and Family Welfare and Department of Higher Education among others.

**NCW DELHI:**

National Commission for Women has taken suo motu cognizance of media reports regarding the alleged abduction, gang-rape, and forced religious conversion of a Dalit woman in Delhi's Jamia Nagar. NCW Chairperson Vijaya Rahatkar has written to the Delhi Commissioner of Police, Delhi, directing immediate, stringent, and time-bound action in the matter and sought a detailed Action Taken Report within seven days. The Action Taken Report has been sought on the FIR registered in the matter, provisions invoked under the Bharatiya Nyaya Sanhita and SC/ST Act, arrest of all accused persons, medical and forensic examination conducted, recording of the survivor's statement before the Magistrate, and measures taken to ensure her safety, confidentiality, protection, counselling, and rehabilitation. The Commission has stated that allegations involving gang-rape, caste-based violence, and forced religious coercion are extremely grave in nature and must be investigated with utmost sensitivity, objectivity, and urgency.

**G-RAM-G DRAFT RULES:**

The government has published Draft Rules under the VB-G RAM G Act, 2025, for wider public consultation. The Rural Development Ministry said that any person,

stakeholder, organisation or institution may submit objections or suggestions on the draft Rules for consideration by the 21st of next month. The Viksit Bharat-G RAM G Act replaces the 20-year-old Mahatma Gandhi National Rural Employment Guarantee Act (MGNREGA), 2005. The new Act aims to enhance the statutory employment guarantee from 100 days to 125 days in a financial year. According to the Ministry, the draft Rules have been framed in accordance with section 33 and other relevant provisions of the Act. The VB-G RAM G Act, 2025 has been notified on the 11th of this month for commencement across all the States and Union Territories with effect from 1st July, this year.

**GOYAL - CANADA VISIT:**

Commerce and Industry Minister Piyush Goyal will be on a three day visit to Canada with a delegation of Indian business leaders from the 25th of May. Commerce and Industry Ministry informed that Mr Goyal will have bilateral engagements in Ottawa and Toronto to advance trade, investment, and CEPA negotiations. The central focus of the visit is the advancement of India-Canada Comprehensive Economic Partnership Agreement, CEPA negotiations.

**KERALAM RAIN:**

The India Meteorological Department has forecast isolated heavy rainfall over Keralam till 27th May and issued a yellow alert in nine districts of the state today. The yellow alert will continue in six districts tomorrow and in nine districts on Monday. The southwest monsoon has further advanced into some parts of the southwest Arabian Sea, more parts of the southeast Arabian Sea, the Comorin area, southwest, southeast and east-central Bay of Bengal, and most parts of the Andaman Sea today. Fishermen have been advised not to venture into the sea along the Keralam-Karnataka-Lakshadweep coasts till the 27th of this month.